RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -280 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం17 ఆగస్టు 2025

# బీజేపీ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక నేడే!




**న్యూఢిల్లీ,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:** ఉప రాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎంపిక ఆదివారం జరిగే అవకాశం ఉంది. నేడు జరిగే ఆ పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో అభ్యర్థిని ఎంపిక చేసి, అభ్యర్థి పేరును సోమవారం ప్రకటించే అవకాశం కనిపిస్తున్నది. ఈ రేసులో కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్, గుజరాత్ గవర్న ర్ దేవవ్రత్ ఆచార్య ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం.

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

## సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్

## సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్




**వాషింగ్టన్, ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం మిగతా2లో...



# ఉచిత బస్ టికెట్‌తో సెల్ఫీ పంపండి: లోకేశ్

**అమరావతి,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:** రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి ట్యాగ్ చేయాలని మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ప్రతి ఉచిత బస్సు టికెట్ ఆశ, స్వేచ్ఛ, గౌరవంతో కూడినదని మిగతా2లో...

# నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

## లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

## నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో

## సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన



**న్యూఢిల్లీ/పాట్నా,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:** ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యా స్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా మిగతా2లో...

# ఏపీలో ఉగ్రలింకుల కలకలం


2లో



# రజనీకాంత్ స్టైలే వేరు

## నేటి తరంలోనూ రజనీకి అభిమానులు

## అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

**అమరావతిఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:** అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ డిప్యూటీ-సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు చెప్పారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మిగతా2లో...

# అధర్మం ఎంత బలంగా ఉన్నా అతి తాత్కాలికమే..

## వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**అమరావతి,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో రిగ్గింగ్ చేసి టీడీపీ గెలిచిందని వైసీపీ ఆరోపిస్తున్న వేళ ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధర్మం ఎంత బలంగా ఉన్నా.. అది తాత్కాలికం మాత్రమేనని తెలిపారు. ధర్మం ఎంత నెమ్మదిగా వెళ్లినా అది శాశ్వతమని స్పష్టం చేశారు. శ్రీకృష్ణుని జీవితమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. కృష్ణాష్టమని సందర్భంగా వైఎస్ జగన్ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలో టీడీపీ అక్రమాల గురించి ఆయన పరోక్షంగా స్పందించారు. పులివెం దుల లోని ఒక చిన్న జడ్పీటీసీ సీటును లాక్కునేందుకు, రాజంపేటలో మరో చిన్న ఒంటిమిట్ట జడ్పీటీసీ మిగతా2లో...

# నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

## - రేపు ప్రధాని మోడీతో భేటీ



**న్యూఢిల్లీ,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి::** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా మిగతా2లో...



2లో

# రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

# బలహీనపడ్డ అల్పపీడనం


2లో

# సూపర్ హిట్ ఎలా అయ్యింది..?

## - ఏపీ సీఎం చంద్రబాబును నిలదీసిన షర్మిల



**అమరావతి,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:** సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యిందని ఏపీ సీఎం చంద్రబాబును ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిలదీశారు. 20 లక్షల ఉద్యోగాల్లో ఒక్కరికైనా ఇచ్చారా? నెలకు రూ.3వేల భృతి ఏ ఒక్క నిరుద్యోగికైనా అందిందా ? 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళకైనా నెలకు రూ.15 వందలు అకౌంట్ లో పడ్డాయా అని ప్రశ్నించారు.అన్నదాత సుఖీభవ కింద సొంతగా రూ.20 వేలు ఇస్తామని మాట మార్చారని.. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో లింక్ పెట్టారని వైఎస్ షర్మిల విమర్శించారు. 30 లక్షల మంది రైతులకు పథకం దక్కకుండా పంగనామాలు పెట్టారని మండిపడ్డారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు పథకంలో కోత పెట్టారని.. రూ.15 వేలు ఇస్తామని రూ.13 వేలకు సరిపెట్టారని అన్నారు. మూడు సిలిండర్లు ఎంత మందికి అందుతున్నాయో అర్థంకాని పరిస్థితి నెలకొందన్నారు. 14 నెలల తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసి, సూపర్ సిక్స్ హామీలను ఉద్ధరించామని చెప్పుకోవడం నిజంగా సిగ్గుచేటు అని విమర్శించారు.సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనడం మిగతా2లో...

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్దాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా..వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణి ంచాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమే..! వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

# ఉచిత బస్స్ టికెట్‌తో సెల్ఫీ పంపండి: లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. ఇది స్వాతంత్య్రం, సమానత్వంతో కల్పించిన అవకాశం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు.

# నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మిడయా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు- ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు. బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు. వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు. ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు- గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

# రజనీకాంత్ స్టైలే వేరు

(మొదటి పేజీ తరువాయి)

మెప్పించాలని ఆకాంక్షించారు. వెండితెరపై 'సూపర్ స్టార్ రజని' అని -టైటిల్ కనిపించగానే థియేటర్లు ఏ విధంగా మార్మోగుతాయో పలుమార్లు చెన్నైలో చూశా. తరాలు మారుతున్నా సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న కథానాయకుడు రజనీకాంత్. నటుడిగా అయిదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజనీకాంత్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ప్రతినాయక పాత్ర పోషించినా, కథానాయకుడిగా మెప్పించినా తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు. ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారు. రజనీకాంత్‌స్టైల్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారు. నటు-డిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

# అధర్మం ఎంత బలంగా ఉన్నా అతి తాత్కాలికమే..

(మొదటి పేజీ తరువాయి)

సీటును బలవంతంగా చెరబట్టేందుకు ఒక గూండా మాదిరిగా చంద్రబాబు అరాచకాలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేశారని ఇటీవల జగన్ ఆరోపించారు. పులివెందుల ఉప ఎన్నికలో 15 పోలింగ్ బూత్‌లు ఉండగా, వాటిలో వైసీపీ ఏజెంట్లను అస్సలు ఉండనివ్వలేదని అన్నారు. ఏ ఒక్క ఏజెంట్‌ను బూత్ దగ్గరకు రానివ్వకుండా ఆపేసి రిగ్గింగ్ చేశారని ఆరోపించారు. మీ పరిపాలన మీద మీకు విశ్వాసం ఉంటే.. మీరు ప్రజలకు మంచి చేశారని నమ్మితే వారు మీకు ఓటు వేస్తారనుకుంటే పులివెందుల ఎన్నికలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే విడుదలైన ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధించిన సంగతి తెలిసిందే.

# నేడు భారత్‌కు రానున్న శుభాన్శు శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్శు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్శు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్శు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

# ఏపీలో ఉగ్రలింకుల కలకలం



- జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థతో నూర్ మహమ్మద్ వాట్సాప్ చాటింగ్
- నిందితుడికి కదిరి కోర్టు రిమాండ్.. కడప జైలుకు తరలింపు

**హైదరాబాద్,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి::** ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్(40) పాకిస్తాన్ ఉగ్రసంస్థలతో లింకులు కలిగి ఉండటం తీవ్ర కలకలం రేపింది. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి పక్కా సమాచారంతో ధర్మవరం పోలీసులు అప్రమత్తమై నూర్ మహమ్మద్‌పై నిఘా ఉంచారు. నిందితుడు జైషే మహ మ్మద్ సంస్థకు చెందిన వాట్సాప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నాడని, అందులోని నంబర్లకు వాట్సాప్ చాటింగ్, కాల్స్ చేసినట్టు నిఘాసంస్థలు గుర్తించాయి. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేలా వ్యాఖ్యలు చేసినట్టు ధ్రువీకరించారు. శుక్రవారం రాత్రి నిందితుడి ఇంటి వద్ద రెక్కీ నిర్వహించిన పోలీసులు ఆ ఇంట్లో సోదాలు చేసి.. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడికి సాయంత్రం ధర్మవరం ప్రభుత్వ దవాఖానలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కదిరిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా.. న్యాయమూర్తి ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నిందితుడిని పోలీసులు కడప జైలుకు తరలించారు. నూర్ మహమ్మద్ నిషేధిత ఉగ్రవాద సంస్థల గ్రూపుల్లో ఉన్నట్టు గుర్తించినట్టు డీఎస్పీ నర్సింగప్ప తెలిపారు. కొన్ని సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడిం చారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత నిందితుడు పాకిస్తాన్ లోని ఉగ్ర సంస్థలతో ఎక్కువ సార్లు ఫోన్ మాట్లాడినట్టు సమాచారం. నూర్ మహమ్మద్‌ను భార్య కొన్నిరోజుల క్రితం వదిలేయడంతో, తాడిపత్రిలో మరో మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నట్టు గుర్తించారు.

# రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్

**న్యూఢిల్లీ,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి::** రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయ ంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారి కంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడించన ప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నా యి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు- చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపురలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు- తెలుస్తోంది.




# సూపర్ హిట్ ఎలా అయ్యింది..?

(మొదటి పేజీ తరువాయి)

హాస్యాస్పదమని షర్మిల మండిపడ్డారు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు చేసింది ఘరానా మోసమని విమర్శించారు. రాష్ట్రంలో సంక్షేమం సన్నగిల్లింది. అభివృద్ధి అటకెక్కింది. సుపరిపాలన కొండెక్కిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో హామీలు ఘనం.. అమలు మాత్రం అరచేతిలో వైకుంఠమని ఎద్దేవా చేశారు. అంతకుముందు పులివెందుల ఉప ఎన్నిక ఫలితాలపై వైఎస్ షర్మిల స్పందించారు. గతంలో కుప్పంలో వైసీపీ చేసిందే ఇప్పుడు పులివెందులలో టీడీపీ చేసిందని అన్నారు. జగన్‌కు, చంద్రబాబుకు పెద్ద తేడా లేదని తెలిపారు. కుప్పంలో ఆనాడు జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే.. ఈనాడు పులివెందులలో చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఇద్దరు కలిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో తాలిబన్ల లెక్క వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరు కలిసి ప్రధాని మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. మరోవైపు మోదీ ఓటు చోరీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే ఇద్దరు నాయకులు నోరు ఎత్తడం లేదని షర్మిల అన్నారు. ఎందుకంటే ఒకరిది బహిరంగ పొత్తు. మరొకరిది అక్రమ పొత్తు అని వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ఎంపీలు మొత్తం బీజేపీకి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు.

# పాక్ వరద మృతులు 321కి చేరిక

**లాహోర్,1ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కూడా కొట్టు-కుపోయాయి. అనేక రహదారులు జలదిగ్బంధమయ్యాయి. వరదల్లో అనేక మంది గల్లంతైనట్లు- అధికారులు వెల్లడించారు. వీరికోసం ముమ్మర గాలింపు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దాదాపు 2వేల మందితో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. మరోవైపు పాక్‌లోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు- స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

# బలహీనపడ్డ అల్పపీడనం

**విశాఖపట్నం,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి: :** అల్పపీడనం బలహీనపడడంతో ఆంధ్రాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు- చెప్పారు. ఈ రోజు పార్వతీపురం మన్యం జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్, ఆదివారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు- విశాఖ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు.



# పోరాట యోధులను విస్మరించిన మోడీ

### స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**విజయవాడ,ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:**

: స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలర్పించిన ఆజాద్ చంద్రశేఖర్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు పేర్లు ప్రధాన ప్రస్తావించకపో వడం శోచనీయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కాంగ్రెస్, సీపీఐదీ తిరుగులేని పాత్ర.. ఆర్ఎస్ఎస్ కు స్వాతంత్ర్య సంగ్రామంతో ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఆర్ఎస్ఎస్ ను ప్రధాన మంత్రి మోడీ ప్రశంసించడం సీపీఐ ఖండిస్తోంది.. దేశంలో పేదరికం తగ్గిందని ప్రధాని ప్రస్తావించారు.. అయితే, 50 కోట్ల మంది వరకు బియ్యం, గోధుమలు, ఉచిత రేషన్ కార్డుల ద్వారా ఎందుకు పంపిణీ చేస్తున్నారు అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 అడుగుల మేర కేంద్ర ప్రభుత్వం నిర్మించాలి అని డిమాండ్ చేశారు. 196 టీ-ఎంసీల నీరు నిల్వ చేయాలి.. పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అని సీపీఐ రామకృష్ణ కోరారు. ఇక, పోలవరం-బనకచర్ల ప్రాజెక్టులో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం చేసుకుంటే సీపీఐ చూస్తూ ఊరుకోదు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తేల్చి చెప్పారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు ఒక అంబక్ ప్రాజెక్ట్.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించడం సీపీఐ స్వాగతిస్తోంది.. ఆర్టీసీలో 3 వేల బస్సులు కొనుగోలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా సాగేలా చేయాలి అని కోరారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ప్రభుత్వ రంగ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి.. అలాగే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని కళాశాలలో నాణ్యమైన విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి సీపీఐ రామకృష్ణ డిమాండ్ చేశారు.

# స్టేట్ లెవెల్ అకడమిక్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న గురురాజా స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:**
ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు చీరాల నగరం నందు నిర్వహించిన 52 వ ఈ సి మీటింగ్ నందు అకడమిక్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎస్ఎస్సి 2025 అవార్డును నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ నందుగల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి కి ప్రధానం చేశారు. ఎస్ఎస్సి 2025లో స్టేట్ లెవెల్ లో వై.వి.ఎస్.నర్సిరెడ్డి 597 ,కె .తిరుమలేష్ రెడ్డి 595 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో టాపర్స్ గా మార్కులు సాధించిన సందర్భంగా ఏపీ స్టేట్ అపుస్మా ప్రెసిడెంట్ శ్రీ తులసి విష్ణు ప్రసాద్, చీరాల శాసనసభ సభ్యులు మాల కొండయ్య యాదవ్ , రాయలసీమ పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఎం.వి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అకాడమిక్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేశారు. 2024.. 25 అకడమిక్ సంవత్సరముగాను ఎస్ఎస్సి 2025 ఫలితాలలో 597,595మార్కులతో స్టేట్ లెవెల్ లో టాప్ టెన్ ర్యాంకర్స్ లో మా పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు మార్కులు సాధించడం విశేషం. ఈ ఫలితాలే మా పాఠశాల సాధిస్తున్న విజయాలకు నిదర్శనం. విద్యార్థుల కు విద్యుత్ తో పాటు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కళల యందు మమేకం చేస్తూ వారిని ఆల్ రౌండర్స్ గా తీర్చిదిద్దుతున్న సందర్భంగా స్టేట్ అపుష్మ వారు అకడమిక్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం ప్రధానం చేసి, స్కూల్ సాధిస్తున్న విజయాలను ప్రశంసించినట్లుగా డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ అవార్డు సాధించిన సందర్భంగా గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి , గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# గిరిజన ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలి.

### వినుకొండలో గిరిజనుల రౌండ్ టేబుల్ సమావేశం...

### పల్నాడు జిల్లా గిరిజనులకు పిలుపునిచ్చిన ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:**



వినుకొండ పట్టణంలో 17వ తేదీ ఆదివారం జరిగే గిరిజన ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు.శనివారం నంద్యాల జిపిఎస్ కార్యాలయం నుండి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు గడిచిన గిరిజన బ్రతుకులు ఏం మాత్రం మారలేదని అన్నారు మన దేశ సంస్కృతిని, నాగరికతను నేటికీ కాపాడుకుంటూ ఆ మహోన్నత సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతున్న ఏకైక జాతి గిరిజన జాతి అన్నారు. గిరిజన హక్కులను కాపాడుకునేందుకు, మన జాతి మనుగడ పెంచేందుకు, అందరం ఏకమై సంకటితం కావడానికి మేధావులతో అభిప్రాయ సేకరణ, భవిష్యత్ కార్యాచరణ కొరకై దిశా నిర్దేశ గురించి చర్చించుకొనుటకు రేపు ఆదివారం ఉదయం 10:30 గంటలకు వినుకొండ పట్టణం నందు సంఘాలకు అతీతంగా గిరిజన సంఘ ముఖ్య నేతలతో మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని అందుకు ప్రతి ఒక్క గిరిజనుడు హాజరై ఈ సమావేశం విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న మేధావులు, ముఖ్య నేతలు వివిధ సంఘ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.

జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి వందలాదిమంది వచ్చి జయప్రదం చేయాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ.





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 16:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %ఒ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

# 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:** ఈనెల 20 నుండి 25 వరకు ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం కోరుతూ నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది అని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు లక్ష్మీదేవి ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగు చున్నాయి ఈ మహాసభల్లో ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలపై ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ సమైక్యత సమగ్రత కోసం విభజన హామీల అమలు కోసం పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం పారిశ్రామిక అభివృద్ధి విద్యార్థి యువజన శ్రామిక మహిళ దళిత మైనార్టీల సమస్యలపై ఉద్యోగ ఉపాధ్యాయ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల సమస్యల పరిష్కారం భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకొని సమరశీల పోరాటాలకు సమయాత్త మై ఎందుకు మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మహిళా సమాఖ్య నాయకులు హుస్సేన్సా సుబ్బరాయుడు రమేష్ నాగార్జున సుభాష్ జాన్ పద్మావతి సరస్వతి రమీజాబీ బి సరస్వతి ఉమాదేవి రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం, అభివృద్దే సీఎం చంద్రబాబు ద్యేయం.

### ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నెరవేర్చిన ఉమ్మడి ప్రభుత్వం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 16:**




ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ మహిళలకు ఆర్ టి సి బస్సు ప్రయాణం నేటి నుంచి అమలు చేస్తూ నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, మహిళా సంక్షేమం సీఎం ద్యేయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం నంద్యాల జిల్లా ప్రజలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు చెబుతూ అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిందనీ, మహిళా సంక్షేమం, అభివృద్దే ద్యేయంగా ఉచిత గ్యాస్, తల్లికి వందనం, ఉచిత ఆర్ టి సి బస్సు ప్రయాణం తదితర పథకాలను మహిళలకు అందించామన్నారు. ప్రభుత్వ పథకాలు మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు.

# ఎస్‌డీఆర్ వరల్డ్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.
















**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 15:**
నంద్యాల పట్టణ శివారు లోని ఎస్‌డీఆర్ వరల్డ్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా రవి కుమార్, ప్రాహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్, హాజరై విద్యార్థులకు దేశభక్తి, క్రమశిక్షణ, మరియు సమాజ సేవ ప్రాముఖ్యతను వివరించారు.పాఠశాల చైర్మన్ శ్రీ కొండా రెడ్డి ఈ సందర్భం పై సందేశం పంపి, విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, మరియు జ్ఞానంతో దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక నృత్యాలు, అద్భుతమైన మార్చ్‌పాస్ట్, తైక్వాండో ప్రదర్శన, మరియు పిరమిడ్ ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు ఈ వేడుకలో పాల్గొని, విద్యార్థుల ప్రతిభను అభినందించారు.





# కూటమి ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి.

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:**
నంద్యాల జిల్లాలోని 29 మండలాలు ,పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎన్జీవోస్ కాలనీలోని నర్సింహయ్య భవనం నందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న అధికార ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలాలు లేని పేదలకు వెంటనే స్థలాలు పంపిణీ చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు స్థలాలు ఇచ్చి గృహ నిర్మాణం చేపట్టి పేదలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటికే ఏర్పడిన జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అసంపూర్తిగా ఉన్న బిల్డింగులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఆయన తెలిపారు. అలాగే పేదలకు నష్టం కలిగించే విద్యుత్ స్మార్ట్ మీటర్స్ ను తక్షణమే రద్దు చేయాలని , విద్యుత్ బారాలు తగ్గించి పేదలను ఆదుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీటి అమలు కు పూనుకోవాలని లేనిపక్షంలో పేదలతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు నరసింహ నాయక్, ఎం సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బాలయ్య, పకీర్ సాహెబ్ పాల్గొన్నారు.

# నంద్యాలలో లో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ.

## అన్నదాతకు అండగా కూటమి పాలన ఉంటుంది. - రాష్ట్ర మంత్రి ఎన్ఎండి. ఫరూక్.















**ఆంధ్ర ప్రగతి నంద్యాల , ఆగస్టు 16:** అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని . సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో శనివారం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో స్థానిక టేక్కే మార్కెట్ యార్డ్ నుంచి శ్రీనివాస్ సెంటర్ మీదుగా సంజీవనగర్ గేట్ మున్సిపల్ ఆఫీస్ నుంచి పద్మావతి నగర్ రోడ్డు వరకు రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారని, సుమారు 200 ట్రాక్టర్లతో నంద్యాలలోని టేక్కే మార్కెట్ యాడ్ నుంచి ర్యాలీ ప్రారంభించారని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. చంద్రన్న పవన్ అన్న నరేంద్ర మోడీ సుఖీభవ' అంటూ ట్రాక్టర్ల ర్యాలీపై హోరెత్తించారని, ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ. 7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు అన్నారు. 'వైసీపీ పాలనలో రైతులు అడుగుడునా దగా పడ్డారని. అన్నదాతకు ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబునాయుడు ధాన్యం కొనుగోలు సమయంలో 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని. వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నామని . అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. 15 నుంచి మహిళలకు ఉచిత స్త్రీ బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. అనంతరం ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేసిన రైతులందరికీ మరియు నియోజకవర్గ మండలాల కూటమి నాయకుల కు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాస్ లతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ టిడిపి అధ్యక్షులు, నంద్యాల టిడిపి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గగ్గటూరు సర్పంచ్ సద్దల పద్మావతి చంద్రశేఖర్ రెడ్డిల పెళ్లిరోజు న అన్నదానం.

### ఎస్ఆర్బిసి పరివర్తన లైఫ్ సెంటర్లో అన్నదానం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:** నంద్యాల గగటూర్ సర్పంచ్ సద్దల పద్మావతి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి లా వివాహ వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల ఎస్ ఆర్ బి సి కాలనీలో ఉన్న పరివర్తన లైఫ్ సెంటర్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చంద్రశేఖర్ రెడ్డి అలియాస్ సేవా రెడ్డిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పరివర్తన లైఫ్ సెంటర్లో ఉన్న పిల్లల ఆకలిని తీరుస్తున్న చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకులు అబ్రహం తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రాయలసీమ ప్రతిభ ఎడిటర్ శివ కుమార్ సూర్య వెలుగు రిపోర్టర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పలు సేవా కార్యక్రమాల్లో నంద్యాల జిల్లాలో రాజకీయ పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడంలో సద్దుల చంద్రశేఖర్ పాత్ర ఎంతో కీలకమైనదని ఎంతోమంది అనాధ పిల్లలకు ఆకలి బాధలను తీర్చే సద్దల చంద్రశేఖర్ రెడ్డికి సేవ రెడ్డి గా పలు స్వచ్ఛంద సంస్థలు గుర్తించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమాలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఆగస్టు 16:**
కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద.జావళి సూచనలతో నంద్యాల పట్టణ కేంద్రంలోని ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, పరిమితికి మించి వాహనాలలో ప్రజలను లేదా ఇతర సరుకులను రవాణా చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా రోడ్డు ప్రమాదాల జరగడం వల్ల గాయపడ్డమే కాకుండా చనిపోయే ప్రమాదం ఉంది. తద్వారా మీరు మీ కుటుంబం నష్టపోవడమే కాకుండా ఇతర కుటుంబాల వారిని కూడా తీరని నష్టం లోటు ఏర్పడే అవకాశం ఉంది. కావున వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాటు పెంచడం మరియు ప్రమాదాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

### అభిరుచి మధు ఆధ్వర్యంలో

## అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతి వేడుకలు.





**ఆంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు 16:** అటల్ బిహారీ వాజ్‌పేయ్ భారతదేశ మాజీ ప్రధానమంత్రిగా, రాజకీయ నాయకుడిగా, కవిగా, రచయితగా, వక్తగా దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న అసాధారణ వ్యక్తి.ఆయన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) స్థాపక సభ్యుల్లో ఒకరు. రాజనీతిజ్ఞుడిగానే కాకుండా రాజకీయాల్లోనూ అజాత శత్రువనే గుర్తింపు దక్కించుకున్న అతికొద్ది మందిలో ఆయనొకరు. దాదాపు ఆరేళ్లపాటు ప్రధానిగా భారత దేశాన్ని పరిపాలించారు. ఆగస్టు 16న వాజ్‌పేయ్ వర్ధంతి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు. మేడ మురళీధర్, డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల సుధాకర్, మరియు చాందిని, డిస్టిక్ సెక్రెటరీ కూరాకుల భరత్, మరియు పసుపుల రవికుమార్, మైనార్టీ రాష్ట్ర నాయకులు ముక్తార్ భాష, సీనియర్ నాయకులు చల్ల మధు, ఎర్రమల బాలమని, శ్రీనాచారి రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి రోజున..బాలకృష్ణులతో బాల అకాడమీ.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఆగస్టు 16:**
నంద్యాల పట్టణంలోని బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని విద్యార్థుల చేత శ్రీకృష్ణ వేషధారణ వేయించి ద్వారకను తలపించేలా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీ లత, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మరియు మాధవీ లత మాట్లాడుతూ...శ్రీ శోభకృతు సంవత్సర దక్షిణాయన శ్రావణ బహుళాష్టమి కృత్తిక నక్షత్రం నాలుగో పాదం బుధవారం నాడు అర్ధరాత్రి యదువంశంలో దేవకి వసుదేవుల పుత్రునిగా శ్రీకృష్ణుడు జన్మించాడు. బాలకృష్ణుడు దిన దిన ప్రవర్ధ మానమగుచు తన లీలా వినోదులచే బాల్యం నుండి అడుగడుగునా భక్తులకు జ్ఞానోపదేశం చేస్తూ వచ్చినాడు. ఈ బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగలిస్తూ వెన్నదొంగగా ముద్ర వేసుకున్నాడు.అలా వెన్నముద్దల దొంగతనంలో కూడా మానవులకు అందని దేవరహాస్యం ఉంది. వెన్న జ్ఞానానికి సంకేతంగా చెబుతారు. పెరుగును మదించగా మదించగా కానీ వెన్న లభ్యం కాదు కదా! అట్టి తెల్లని వెన్నను తాను తింటూ ఆ అజ్ఞానం అనే నల్లటి కుండను బద్దలు కొట్టి మానవులలో జ్ఞానజ్యోతిని వెలిగించడమే కృష్ణ సందేశంగా భావించాలి అని చెప్పారు. అలాగే చిన్నారి చేష్టలలో మరో సందేశాన్ని చెప్తారు. గోపికలు కుండలలో ఇండ్లకు నీళ్లను యమునా నదిలో నుండి తీసుకుని వెళుతూ ఉంటే రాలని విసి చిల్లుపెట్టేవాడట. అలా ఆ కుండ మానవ శరీరము అనుకుంటే ఆ కుండలోని నీరు అహంకారం. ఆ అహంకారం కారిపోతేనే గాని జీవికి ముక్తి లభించదని ఇలా వారి లీలలలోని ఆంతర్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక చిన్నతనం నుండి అనేక మంది రాక్షసులను సంహరిస్తూ దుష్ట శిష్ట రక్షణ కావిస్తూ కురుపాండవ సంగ్రామంలో అర్జునునకు రథసారధి అయ్యి అర్జునునిలో ఏర్పడిన అజ్ఞానాంధకారాన్ని తొలగించుటకు విశ్వరూపాన్ని చూపించి గీతను బోధించి తద్వారా మానవాళికి జ్ఞానామృతాన్ని ప్రసాదించాడు. కృష్ణ తత్వాన్ని కొనయాడి చెప్పుటకు వెయ్యి తలలు కలిగిన ఆదిశేషులకే సాధ్యం కాదని విద్యార్థులకు వివరించారు. ఇంతటి గొప్ప కృష్ణ భగవానుని జ్ఞానబోధతో మానవుడు తనలో ఉన్నటువంటి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని అజ్ఞానాంధకారాన్ని పోగొట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్నారులు కృష్ణుడు, బలరాముడు మరియు గోపికల వేషదారణలతో అందరిని అబ్బురపరిచారు.

# శ్రీకృష్ణుని గీతాబోధనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:**శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నంద్యాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న శ్రీకృష్ణ దేవాలయం నందు శ్రీ కృష్ణ భగవాన్ సేవాసమితి వారు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రతినిధులు , నాయకులు శ్రీకృష్ణ దేవాలయం నుంచి ఉట్టి ఊరేగింపు ప్రారంభించారు. అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమను ఉంచి పట్టణ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. యువత, పిల్లలు భజనలు, కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారని. చిన్నారులు రాధాకృష్ణుల వేషధార ణలతో ఆకట్టుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముందుగా అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జ్ఞానం, మోక్షం, బ్రహ్మం, ఆధ్యాత్మికం గురించి అద్భుతంగా చెప్పిన భగవాన్ శ్రీకృష్ణుని గీతాబోధనలు నేటి సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. మానవుడు తన జీవితంలో ఎదుర్కొనే ప్రతి సంఘటనకు భగవద్గీత ద్వారా ధర్మమార్గం చూపించిన శ్రీ కృష్ణుడి మార్గం.. సమసమాజానికి, సర్వమానవ సంక్షేమానికి ఎంతగానో తోడ్పడుతాయన్నారు. శ్రీ కృష్ణుని దివ్యమైన ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్, వాకా వరప్రసాద్ యాదవ్, విజయ గౌరీ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, చంద్రుడు, పార్థసారథి, మెట్ల శ్రీనివాసరావు, హరి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఆళ్లగడ్డ పోలీసులు.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 16:** కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ. ప్రవీణ్ ఆదేశాలమేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో ప్రతి శనివారం "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం" నిర్వహించబడుతుంది. ఈ సందర్భంలో డీఎస్పీ ఆళ్లగడ్డ ప్రమోద్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సంధర్భంగా రేవనూరు కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలలో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.



ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మరియు పరిమితికి మించి ప్రయాణికులను సరుకులను రవాణా చేయరాదు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ జూనియర్ కళాశాల

# టైపిస్ట్ షబ్బీర్ కు బెస్ట్‌కమాండేషన్ అవార్డు.

## కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసులు.





**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఆగస్టు 16:**
గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల ఎర్రగుంట్ల నందు టైపిస్టుగా పనిచేస్తున్న యస్.షబ్బీర్ అహమ్మద్ కు బెస్ట్ కమాండేషన్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా మన జిల్లా మంత్రి బిసి. జనార్ధన్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతుల మీదుగా అవార్డును అందు కున్నారు. వీరు తమ యొక్క వృత్తి పట్ల నిబద్ధత మరియు అంకితభావంతో పనిచేసి నందుకు జిల్లా కలెక్టర్ సేవల ను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు. మా కళాశాల టైపిస్టు ఈ అవార్డును పొంది నందుకు కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసులు, లెక్చరర్స్ బాలచంద్రుడు, బాలరాజు, బాలచింతలయ్య, నాగ కుమారి మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థి నీ,విద్యార్థులు అందరూ అభినందనలు తెలియ జేశారు.

# వైసీపీ వార్నింగులు.. ఎవరూ పట్టించుకోవట్లేదా ..!

**ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:**

రాజకీయాల్లో ఉన్న నాయకులు విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం తప్పుకాదు. కానీ, లెక్క పత్రం లే కుండా... చేసే విమర్శలను ఎవరూ హర్షించరు. పైగా.. బలమైన కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు మరింత ఆలోచించుకుని వ్యవహరించాలి. ఒక మాట అంటే.. నాలుగు మాటలు ఎదురు వచ్చే పరిస్థితి వైసీపీకి ఎదురవుతోంది. ఈ విషయాన్ని నాయకులు లైట్ తీసుకుంటున్నారో.. లేక.. ఏం జరుగు తోందో తెలియదు కానీ, వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు గాలి వాటంగా ఉన్నాయన్న విమర్శలు వస్తు న్నాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి మాజీ మంత్రి అంబటి చేసిన వ్యాఖ్య లు బూమరాంగ్ అయ్యాయి. ఎక్కడో వేరే రాష్ట్రంలో జరిగిన ఎన్నికల రిగ్గింగ్ దృశ్యాలను ఇక్కడ జరిగినట్టు గా ఆయన పోస్టు చేయడం.. వాటికి వ్యాఖ్యానాలు కూడా జోడించడం.. పార్టీని అభాసుపాల్జేసింది. ఈ పరి ణామాలపై పార్టీ అంతర్మథనం చెందే పరిస్థితి వచ్చింది. కానీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిం ది. ఈ ఒక్కటే కాదు.. ఉచిత బస్సు



ప్రయాణం ప్రారంభించకుండానే.. ఈ పథకం ఫెయిల్ అయిందంటూ .. వైసీపీ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. కానీ, సీఎం చంద్రబాబు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన తర్వాత.. మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో వైసీపీ నేతలు అప్పటి వరకు చేసిన విమర్శలు గాలికి కొట్టుకుపోయాయి. నిజానికి ఏదైనా పథకంపై విమర్శలు చేయాలని అనుకున్నప్పుడు ఖచ్చితమైన లెక్కలు వేసుకుని ముందుకు సాగాలి. ఆధారాలతో ముందుకు రావాలి. లేకపోతే.. ఏ పార్టీకైనా ఇబ్బందులు తప్పవు. అసలే వైసీపీపై ఇంకా ఇంకా వ్యతిరేకత ను పెంచే క్రమంలో కూటమి ప్రభుత్వం దూకుడుగా ముందుకుసాగుతోంది. 11 సీట్లే వచ్చాయి కదా.. అని వైసీపీని వదిలి పెట్టడం లేదు. ఈ నేపథ్యంలో వైసీపీ వేసే ప్రతి అడుగూ కీలకంగా మారాల్సిన అవసరం ఉందని సీనియర్లు చెబుతున్నా రు. ఏదో మీడియా ముందుకువ చ్చి అన్నామంటే అన్నాం అన్నట్టుగా విమర్శలు చేస్తే.. ప్రయోజనం ఉండకపోగా.. పార్టీకి మరింత చేటు వస్తుందని కూడా చెబుతున్నారు. పార్టీ అధినేత జగన్ సైతం.. ఎలాంటి ఆధారాలు లేకుండా చేస్తున్న విమర్శలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఇటీవల వర్షాలకు పొలాల్లోకి నీరు చేసింది. ఆ వెంటనే కలెక్టర్‌రైతులకు పరిహారం ఇచ్చేశారు. మరి ఈవిషయం తెలిసో.. తెలియకో జగన్ విమర్శలు చేశారు. కానీ, అవి విఫలమయ్యాయి. ఇలా.. వైసీపీ చేస్తున్న పనులు ఆ పార్టీకి ఎదురు తిరుగుతున్నాయన్న చర్చ జోరుగా సాగుతుండడం గమనార్హం.

# పేదల పాలిట కల్పతరువు.. సీఎం రిలీఫ్ ఫండ్.

## - మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 16:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. నేడు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు రూ. 31.5 లక్షలు %ఽ% అత్యవసర వైద్య సేవలకు నిమిత్తం (లెటర్ అఫ్ క్రెడిట్) క్రింద ఇద్దరు లబ్ధిదారులకు రూ. 13 లక్షలు విలువైన చెక్కులను మంత్రి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు. చెక్కుల పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని.. వారి యోగక్షేమాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మంత్రికి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# డీఈవో చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సల్లెపల్లి లావణ్య రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 16:**




నంద్యాల జిల్లా కేంద్రంలోని పేరేడ్ గ్రామంలో జరిగినటువంటి 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో స్పోకెన్ గైడ్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన సల్లెపల్లి లావణ్య రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. శిరివెళ్ల ప్రజాశక్తి విలేఖరి సల్లెపల్లె మల్లికార్జున రెడ్డి కూతురు సర్వేపల్లి లావణ్య రెడ్డి పలు రంగాల్లో పలు విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరసడం విశేషం. నంద్యాల జిల్లా కలెక్టర్ నంద్యాల జిల్లా ఎస్పీ మరియు రాష్ట్ర మంత్రివర్యులు హాజరైనటువంటి ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో లావణ్య రెడ్డి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధికారుల చేత ప్రశంసా పత్రం అందుకున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలువురు ప్రముఖులు పెద్దలు అభినందనలు తెలియజేశారు.

# శ్రమజీవులకు వేగుచుక్క ముళ్ళ ఆసిఫ్ భాష.

## కష్టానికి తగ్గ ఫలితం - ఉత్తమ అవార్డు ప్రధానం.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్టు 16:**



శ్రమజీవులకు ఆయన ఓ వేగుచుక్క పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపాధి చూపడమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి వేతనాలు సకాలంలో శ్రమజీవుల ఖాతాలలో నగదు పడేల కృషి చేయడమే తన కర్తవ్యం గా భావించి విధి నిర్వహణలో అలుపెరుగని కష్టాన్ని చిరునవ్వుతో కొనసాగిస్తున్న ముళ్ళ ఆసిఫ్ భాషకు ఉత్తమ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర మంత్రులు ఆదేశాల మేరకు డ్రామా పీడీ సూర్యనారాయణ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంశాపత్రం అందుకున్నారు ఈ సందర్భంగా ముళ్ల ఆసిఫ్ భాషను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క సిబ్బంది పలువురు మేటీలు శనివారం ఘనంగా సన్మానం చేశారు.

# సర్దార్ గౌతు లచన్న జయంతి ఘనంగా నివాళులు

## జాతీయ స్వాతంత్రోద్యమ యోధుడు ఆంధ్ర రైతోధ్యమ రధ సారధి బడుగు బలహీన వర్గాల నాయకుడు :ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




**ఆంధ్ర ప్రగతినంద్యాల క్రైం, ఆగస్టు 16,** :జిల్లా పోలీస్ కార్యాలయం నందు శనివారం ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో శ్రీకాకులం జిల్లాలో గౌతు లచ్చన్న ప్రజలందరికీ దిక్సూచిగా నిలిచారు. గౌతు లచ్చన్న గారు ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలబడ్డ మహనీయుడు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం."దేశ స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాక, రైతు%-%కూలీల సంక్షేమం కోసం చేసిన పోరాటం గౌతు లచ్చన్న మహోన్నత యక్తి అని కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలను, మార్గాలను ఆదర్శాలను ఆకర్షితుడై స్వాతంత్ర పోరాటంలో భాగంగా అనేక ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లారని నిజాయతి పరుడైన మంచి రాజకీయ నాయకుడిని అనేక మార్లు లోక్ సభకు ఎన్నికయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, సూర్య మౌళి పిజిఆర్ఎస్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు ,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమకారులనుకనే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

## అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్



హైదరాబాద్, **ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:** తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగించి, కార్యోన్ముకిన్ని చేసి యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడు అని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. కానీ ఈ పుస్తకావిష్కరణలకు రావాలంటే పదంపదం ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చానని, ఇంత గొప్ప అవకాశాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇచ్చారని అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని, తనకు వాళ్ల మీద ప్రయోగిస్తే తనకంటే మూర్ఖుడు మరోకరు ఉండరని అన్నారు. తాను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతానని, వాళ్ల పాపాన వాళ్లేపోతారని భావిస్తానన్నారు. తన గెలుపుతో గిట్టని వాళ్లకు దుఃఖం వచ్చిందని, తాను సంతకం పెడుతుంటే వాళ్లకు గుండెల్లో రాసినట్టు అయ్యిందని అన్నారు. అందాల పోటీల్లప్పుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడించామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మొకరించామని అన్నారు. కట్టడాలు ఎవరైనా కట్టొచ్చని, అందమైన భవనాలు అభివృద్ధి కాదని, పేదలకు సొంత ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవం నిలబెడుతున్నామని అన్నారు. ఒకనాడు సీఎంను చూడాలంటే గొప్ప సన్నివేశం. కానీ ఇప్పుడు ఎప్పుడైనా, ఎవరైనా కలవచ్చని అన్నారు. తాను జడ్పీటీసీ కాగానే కౌన్సిల్ వచ్చిందని, తర్వాత ఎమ్మెల్సీ అయ్యానని, తెలంగాణకి రెండో సీఎం అయ్యానని అన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్మేది

## వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి




విశాఖపట్నం, **ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:**ఉచిత బస్సు పేరుతో మహిళా ఆశలను బస్ టైర్ల కింద తొక్కేశారంటూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. శనివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళను మోసం చేశారంటూ చంద్రబాబు సర్కార్‌ని నిలదీశారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ మహిళను మోసం చేశారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 16రకాల బస్సులు ఉంటే కేవలం ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఎన్నికలు ముందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో ప్రయాణం చేయొచ్చంటూ హామీ ఇచ్చారు. శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారు. మహిళలను మోసం చేయడం సూపర్ హిట్ నా..?. చీఫ్ మినిస్టర్ అంటే చంద్రబాబు చీటింగ్ మాస్టర్‌గా మారారు. కూటమి ప్రభుత్వం అంటే కోతల ప్రభుత్వంగా మారిందని వరుదు కళ్యాణి దుయ్యబట్టారు. 16పదహారు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళలకు అనుమతి ఇవ్వాలి. పది 15 బస్సులు మారితే గానీ తిరుపతి వెళ్లడం సాధ్యం కాదు. లగేజీతో మహిళలు 15 బస్సులు మారి తిరుపతి వెళ్లగలరా..?. తిరుపతి శ్రీకాళహస్తి కాణిపాకం అన్నవరం, విజయవాడ నో ఫ్రీ బస్.. రెండున్నర కోట్ల మంది మహిళను మోసం చేశారు. చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానాల ఖర్చు తగ్గించుకుంటే మహిళలు అందరూ అన్ని బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చని అంటూ వరుదు కల్యాణి కళ్యాణి వ్యాఖ్యానించారు.

లోకేష్ మీ మేనత్తలు ఏనాడైనా మీ నాన్నకు రాఖీలు కట్టారా?. మీ ఇంటి శుభకార్యాల్లో మీ మేనత్తలను మీ నాన్నా పిలిసారా?. హెరిటేజ్‌లో ఎంత వాటా మీ నాన్న మీ మేనత్తలకు ఇచ్చారు?. మహిళా గౌరవం గురించి మాట్లాడే అర్హత లోకేష్‌కు ఉందా?. పవన్ కళ్యాణ్ తల్లిని పది కోట్లు- ఖర్చు చేసి లోకేష్ తిట్టించలేదా? అంటూ వరుదు కల్యాణి ప్రశ్నించారు.

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

### పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ -డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి



హైదరాబాద్, **ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:**

దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ-సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ-సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు.

ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించాను. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. - టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సుల్లో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీఇ÷-చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

# సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్: షర్మిల




**ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు 'సూపర్ ఫ్లాప్' అయ్యాయని, ఇది ప్రజలను ఘరానా మోసం చేయడమేనని ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు."సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యింది సీఎం చంద్రబాబు గారూ? 20 లక్షల ఉద్యోగాలు అన్నారు... ఒక్కరికైనా ఇచ్చారా? నెలకు రూ.3 వేల భృతి ఏ ఒక్క నిరుద్యోగికైనా అందిందా? 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళకైనా నెలకు రూ.15 వందలు అకౌంట్ లో పడ్డాయా? అన్నదాత సుఖీభవ కింద సొంతగా రూ.20 వేలు ఇస్తామని మాట మార్చారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో లింక్ పెట్టారు. 30 లక్షల మంది రైతులకు పథకం దక్కకుండా పంగనామాలు పెట్టారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు పథకంలో కోత పెట్టారు. రూ.15 వేలు ఇస్తామని రూ.13 వేలకు సరిపెట్టారు. మూడు సిలిండర్లు ఎంత మందికి అందుతున్నాయో అర్థంకాని పరిస్థితి! 14 నెలల తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసి, సూపర్ సిక్స్ హామీలను ఉద్ధరించామని చెప్పుకోవడం నిజంగా సిగ్గుచేటు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనడం హాస్యాస్పదం. చంద్రబాబు గారు రాష్ట్ర ప్రజలకు చేసింది ఘరానా మోసం. రాష్ట్రంలో సంక్షేమం సన్నగిల్లింది. అభివృద్ధి అటకెక్కింది. సుపరిపాలన కొండెక్కింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో హామీలు ఘనం... అమలు మాత్రం అరచేతిలో వైకుంఠం" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు.

# చందానగర్ ఖజానా దోపిడీని ఛేదించిన పోలీసులు

## నిందితులను అదుపులోకి తీసుకుని సొత్తు స్వాధీనం

హైదరాబాద్,**ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:::**హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ప్రత్యేకబృందాలు నిఘా పెట్టి వారిని పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి నాటు తుపాకులు, బులెట్లు- స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. నిందితులు ఖజానా జ్యువెలరీ వద్ద 20 రోజులు రెక్కీ నిర్వహించినట్లు- తెలిపారు. దోపిడీకి మొత్తం ఏడుగురు వ్యక్తులు వచ్చినట్లు- పేర్కొన్నారు. బైకులపై వచ్చి దోపిడీ చేసి, మళ్లీ బైకులపైనే పరారయ్యారు. నకిలీ నంబర్ ప్లేట్లతో వచ్చి చోరీకి పాల్పడి.. ఆ తర్వాత వాటిని మార్చుకున్నారు. నగర శివారులో, భద్రతాసిబ్బంది ఎక్కువగా లేని దుకాణాన్ని ఎంచుకొని దోపిడీకి పాల్పడ్డారు. 10 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులతో పరారయ్యారు. ఈ ముఠా గతంలో కోల్‌కతా, బిహార్, కర్ణాటకలో దోపిడీలకు పాల్పడినట్లు- గుర్తించాం. రెండేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటూ చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నారు. ఈ బిహార్ ముఠా హైదరాబాద్‌లో చేసిన తొలి చోరీ ఇది. ఇతర రాష్ట్రాలకూలీలను నియమించుకునేవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కూలీలకు ఏమైనా నేర చరిత్ర ఉందా అని ఆరా తీయాలి. లేబర్ సప్లయ్ ఏజెన్సీలు తమ వద్దకు వస్తున్న వారి వివరాలు మాకు ఇస్తే బాగుంటుందని వినీత్ తెలిపారు.

# రజనీకి చంద్రబాబు, మోడీల అభినందనలు

## కృతజ్ఞతలు తెలిపిన తలైవా రజనీ కాంత్



చెన్నై,**ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. తలైవా ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రెండు రోజుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఆయనకు అభినందనలు తెలిపారు. చంద్రబాబు పోస్ట్‌ను షేర్ చేసిన రజనీ.. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.మీ మాటలు నా హృదయాన్ని తాకాయి. మీ అభినందనలు నాకు ఆనందాన్నిచ్చాయి. మీ సందేశం నా మనసుకు హత్తుకుంది. ఈ శుభాకాంక్షలు నాలో స్ఫూర్తి నింపాయి. మీ లాంటి వ్యక్తుల ప్రేమ, స్నేహంతో నేను సినిమా పరిశ్రమలో ఉత్తమంగా రాణించడానికి కృషిచేస్తాను అంటూ చంద్రబాబుకు రజనీకాంత్ థాంక్స్ చెప్పారు. ఆగస్టు 15 నాటికి సూపర్ స్టార్ ఇండస్ట్రీలో ప్రవేశించి 50 ఏళ్లు పూర్తయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న ఫొటోను పంచుకొని ఏపీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ తన సినిమాలతో ప్రేక్షకులను అలరించడమే కాకుండా సందేశాలు కూడా ఇస్తారని కొనియాడారు. సామాజిక సమస్యలపై కూడా పలు చిత్రాలు తీశారని.. అవి ఎంతోమందిని కదిలించాయని తెలిపారు. ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ కూడా రజనీకాంత్‌కు విషెస్ చెప్పారు. ఆయన పోషించిన వైవిధ్యమైన పాత్రలు ప్రేక్షకులపై ఎంతో ప్రభావం చూపాయన్నారు. ఇలాగే మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. మోదీకి సైతం రజనీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. తానెంతగానో గౌరవించే నాయకుడి నుంచి అభినందనలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ పోస్టు పెట్టారు.

---

# పోరాట యోధులను విస్మరించిన మోడీ

## స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విజయవాడ, **ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:**

స్వాతంత్య్ర సంగ్రామంలో ప్రాణాలర్పించిన ఆజాద్ చంద్రశేఖర్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు పేర్లు ప్రధాన ప్రస్తావించకపోవడం శోచనీయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. స్వాతంత్య్ర సంగ్రామంలో కాంగ్రెస్, సీపీఐదీ తిరుగులేని పాత్ర.. ఆర్ఎస్ఎస్ కు స్వాతంత్ర్య సంగ్రామంతో ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఆర్ఎస్ఎస్ ను ప్రధాన మంత్రి మోడీ ప్రశంసించడం సీపీఐ ఖండిస్తోంది.. దేశంలో పేదరికం తగ్గిందని ప్రధాని ప్రస్తావించారు.. అయితే, 50 కోట్ల మంది వరకు బియ్యం, గోధుమలు, ఉచిత రేషన్ కార్డుల ద్వారా ఎందుకు పంపిణీ చేస్తున్నారు అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 అడుగుల మేర కేంద్ర ప్రభుత్వం నిర్మించాలి అని డిమాండ్ చేశారు. 196 టీ-ఎంసీల నీరు నిల్వ చేయాలి.. పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అని సీపీఐ రామకృష్ణ కోరారు. ఇక, పోలవరం- బనకచర్ల ప్రాజెక్టులో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం చేసుకుంటే సీపీఐ చూస్తూ ఊరుకోదు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తేల్చి చెప్పారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు ఒక అంబక్ ప్రాజెక్ట్.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించడం సీపీఐ స్వాగతిస్తోంది.. ఆర్టీసీలో 3 వేల బస్సులు కొనుగోలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా సాగేలా చేయాలి అని కోరారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ప్రభుత్వ రంగ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి.. అలాగే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని కళాశాలలో నాణ్యమైన విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి సీపీఐ రామకృష్ణ డిమాండ్ చేశారు.

# బలహీనపడ్డ అల్పపీడనం

విశాఖపట్నం,**ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి:**అల్పపీడనం బలహీనపడడంతో ఆంధ్రాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు- చెప్పారు. ఈ రోజు పార్వతీపురం మన్యం జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్, ఆదివారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు- విశాఖ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు.

# మరోమారు పోలవరం కాఫర్ డ్యామ్‌కు దెబ్బ



పోలవరం, **ఆగస్ట్,16 ఆంధ్ర ప్రగతి::**గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్‌కు వరదనీరు పోటెత్తింది. దీంతో ఎగువ కాఫర్ డ్యాంలో కొంత భాగం పాడైనట్టు- తెలుస్తోంది. 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతున కాఫర్ డ్యాంకు డ్యామేజ్ వాటిల్లినట్టు- చెబుతున్నారు. ఇప్పటికే 2022 ఆగస్ట్ భారీ వరదలకు ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్ కొంతమేర దెబ్బతింది. దిగువన బట్రస్ డ్యాం నిర్మాణం, ఎగువన ఎత్తు, వెడల్పు పెంచిన చోటే ఇప్పుడు కొంతమేర నిర్మాణం దెబ్బతిన్నట్టు- సమాచారం. అయితే, దీనివల్ల పెద్దగా నష్టం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు కూడా పూర్తి చేసినట్టు- అధికారులు వెల్లడించారు. కాపర్ డ్యాం నుంచి సీపేజ్ కొనసాగుతుండడంతో.. ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేస్తూ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు- తెలుస్తోంది.

# శాంసన్‌ను ట్రేడింగ్‌లో తీసుకునేందుకు
# ఆసక్తి కనబరుస్తున్న కేకేఆర్

2026 ఐపీఎల్ ట్రేడింగ్ హీట్ ఇప్పట్నుంచే మొదలైనట్లు కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్ స్టార్ ప్లేయర్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీని విడిచిపెట్టేందుకు రెడీ అయ్యాడంటూ కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అతడిని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ట్రేడ్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ రేస్‌లోకి మరో ఫ్రాంచైజీ వచ్చింది.కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు శాంసన్‌ను ట్రేడింగ్‌లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. 2024లో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టిన శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ గతేడాది వదులుకుంది. దీంతో 2025 ఎడిషన్‌లో ఆజింక్యా రహానే కెప్టెన్సీలో కోల్‌కతా బరిలోకి దిగింది. కానీ, ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది.అందుకే కేకేఆర్ ఫ్రాంచైజీ కెప్టెన్ కోసం చూస్తోంది. ఈ క్రమంలోనే శాంసన్‌ను తీసుకుంటే కెప్టెన్ సమస్య తీరిపోతుందని భావిస్తోంది. అందుకే రాజస్థాన్‌కు కోల్‌కతా భారీ ఆఫర్ కూడా ఇచ్చిందని సమాచారం. శాంసన్ ఒక్కడిని ఇస్తే, అతడికి బదులుగా తమ జట్టులో నుంచి ఇద్దరు ప్లేయర్లను ఇచ్చేందుకు కేకేఆర్ ఓకే చెప్పిందని తెలుస్తోంది.2024 మెగావేలానికి ముందు రాజస్థాన్ శాంసన్‌ను రూ.18 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఇప్పుడు అతడిని ట్రేడింగ్‌లో వదులుకోవాలనుకుంటే, అంత మొత్తానికి సరిపడేంత ఆటగాళ్లనే తీసుకోవాలి. ఈ నేపథ్యంలో శాంసన్‌ను ఇచ్చేసి, చెన్నై నుంచి రవీంద్ర జడేజా లేదా శివమ్ దూబెను తీసుకుంటామని అడిగిందట. కానీ సీఎస్కే మేనేజ్‌మెంట్ దానికి నో చెప్పిందట.ఇక ఇప్పుడు కేకేఆర్ ఆఫర్ మాత్రం రాజస్థాన్‌కు కలిసొచ్చేలా ఉంది. తమకు ఇద్దరు ఆటగాళ్లతోపాటు ఇంకా క్యాష్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే కోల్‌కతా రఘువంశీ, రమణ్‌దీప్ సింగ్‌ను వదులుకోవాలని అనుకుంటుందట. గత మెగావేలంలో రమణ్‌దీప్‌ను రూ.4 కోట్లకు, రఘువంశీని రూ.3 కోట్లకు కొనుగోలు చేసింది. అంటే వీళ్ల విలువ రూ.7 కోట్లే. ఈ లెక్కన కేకేఆర్ ఆఫర్‌కు రాజస్థాన్ ఓకే చెబితే, ఇద్దరు ప్లేయర్లతోపాటు రూ.11 కోట్ల క్యాష్ కూడా రిటర్న్ వస్తుంది.అలా శాంసన్‌ను తీసుకొని అతడికే కేకేఆర్ కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చే అవకాశాలు



ఉన్నాయి. అలాగే జట్టులో వికెట్ కీపర్ కొరత కూడా ఉంది. కాబట్టి అది కూడా సంజుకు కలిసొచ్చే అంశమే. అలాగే ఆర్ఆర్‌కు ఫినిషర్ అవసరం ఉంది. అందుకే రమణ్‌దీప్ సింగ్ లేదా రఘువంశీని తీసుకొని బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉందనేది విశ్లేషకుల అంచనా. రమణ్‌దీప్ బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్ కూడా చేయడం ఎక్స్ ట్రా క్వాలిఫికేషన్. అందుకే రాజస్థాన్ ఈ ట్రేడింగ్‌ను తెలివిగా వాడుకోవాలి ప్లాన్ చేస్తుందట!చెన్నై సూపర్ కింగ్స్ కూడా శాంసన్‌ను తీసుకోవాలని ఆనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టులో రవిచంద్రన్ అశ్విన్ కూడా తనను వదిలేయాలని సీఎస్కేకు రిక్వెస్ట్ చేశాడట. ఈ క్రమంలోనే అశ్విన్‌ను ఇచ్చి శాంసన్‌ను చెన్నై తీసుకునే అవకాశాలు ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే!

# పాక్ సీనియర్ క్రికెటర్ల జీతాలు కట్!!



పాకిస్థాన్ క్రికెట్ జట్టు ఆటతీరు రోజు రోజుకు దిగజారిపోతోంది. గత కొద్ది రోజులుగా పేలవ ప్రదర్శనలతో సిరీస్‌లను కోల్పోతుంది. రీసెంట్‌గా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ కోల్పోయింది. ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో తరచూ వైఫల్యాలు ఎదురవుతుండడంతో పాక్ క్రికెట్ బోర్డు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి పీసీబీ సిద్ధమవుతోంది. జట్టులో సీనియర్ క్రికెటర్ల జీతాలను బోర్డు త్వరలోనే తగ్గించబోతోందని వార్తలు వస్తున్నాయి.ప్రస్తతం పీసీబీ కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లకు భారీ మొత్తంలోనే చెల్లిస్తుంది. గతేడాది జీతాలు కూడా పెంచింది. బాగా ఆడేగాలా ప్రోత్సహకాలు అందిస్తుంది. కానీ, ఆటగాళ్ల తీరు మాత్రం పేలవంగానే సాగుతోంది. ముఖ్యంగా గత రెండేళ్లుగా ప్రపంచ వేదికల్లో పాకిస్థాన్ ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. సిరీస్ సిరీస్‌కూ గ్రాఫ్ పడిపోతుంది. దీంతో కాంట్రాక్ట్ ఆటగాళ్ల ఒప్పందం నుంచి కేటగిరీ ఎ లోని ప్లేయర్ల శాలరీల్లో కోత పెట్టాలని బోర్డు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఉన్న ప్లేయర్లకు రెవెన్యూలో 3 శాతం ఇస్తున్నారు. దీంతో ప్లేయర్లకు భారీ మొత్తంలో ప్రస్తుతం శాలరీలు అందుతున్నాయి. కానీ ఈ రెవెన్యూ షేర్‌ను నిలిపివేయాలని పాక్ బోర్డు ఆలోచన చేస్తుంది. ఇది జరిగితే, సీనియర్ ఆటగాళ్ల సంపాదన తగ్గిపోతుంది. ఇందులో బాబర్ అజామ్, రిజ్వాన్ వంటి స్టార్ ప్లేయర్లు శాలరీలు తగ్గవచ్చు! బోర్డు ఒప్పందం ప్రకారం ఒక ఆటగాడికి టెస్టు మ్యాచ్‌కు రూ. 12 లక్షలు లభిస్తుంది. అలాగే వన్డే మ్యాచ్‌కు రూ. 6 లక్షలు, టీ20కి రూ. 4 లక్షలు చెల్లిస్తున్నారు. దీంతో ఏ కేటగిరీలోని క్రికెటర్లకు ప్రతినెలా రూ. 6.57 లక్షల పాకిస్థానీ రూపాయలు ఇస్తారు. ప్రస్తుతం బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ ఇద్దరే ఈ కేటగిరీలో ఉన్నారు. ఒకవేళ ఐసీసీ రెవెన్యూ వాటాను తొలగిస్తే, ఈ ఇద్దరు ఆటగాళ్లు ఎక్కువగా నష్టపోతారు.అయితే కొన్నినెలలుగా %ూజదీ% ఆటగాళ్లపై ఖర్చును పెంచింది. గత సంవత్సరంతో పోలిస్తే రిటైనర్‌షిప్ బడ్జెట్ కూడా పెరిగింది. కానీ, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులను మాత్రం పెంచేలేదు. అదే సమయంలో బోర్డుకు ఆదాయం మాత్రం పెరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో జరగడం వల్ల పీబీసీ కొంత వరకూ ఆదాయం కోల్పోయిందనే చెప్పాలి. ఈ టోర్నీలో భారత్ తమ మ్యాచ్‌లు హైబ్రిడ్ మోడ్‌లో ఆడింది. తాజాగా పాక్, విండీస్ పర్యటనలో మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోల్పోయింది. విండీస్‌పై వన్డే సిరీస్ కోల్పోవడం పాక్‌కు 34ఏళ్ల తర్వాత తొలిసారి ఇదే. ఈ సిరీస్‌లో పాక్ తొలి మ్యాచ్‌లో నెగ్గినా, తర్వాత రెండు వన్డేల్లో ఓడి సిరీస్ కోల్పోయింది. ఇలా రెండేళ్లుగా ఆటగాళ్ల ప్రదర్శన పడిపోవడమే జీతం తగ్గించడానికి అతిపెద్ద కారణంగా తెలుస్తుంది.ఈ ఏడాది పాకిస్థాన్ మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడగా అందులో ఒక టెస్టులోనే నెగ్గింది. ఇక 11 వన్డేలు ఆడితే 2 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించారు. ఇక టీ20ల్లోనూ అదే ప్రదర్శన కనబర్చారు. 2025లో పాక్ ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు ఆడింది. అందులో 7 మ్యాచ్‌లు నెగ్గగా, మరో 7 మ్యాచ్‌లు ఓడింది. ఇక రీసెంట్‌గా బంగ్లాదేశ్, వెస్టిండీస్‌పై ఓటమి పీసీబీని మరితం కోపానికి గురి చేసింది.

# ఆసియా కప్‌లో గిల్‌కు
# నో ఛాన్స్!



2025 ఆసియా కప్‌కు సమయం దగ్గరపడుతోంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభమై, 28న ఫైనల్‌తో ముగుస్తుంది. ఈ టోర్నీకి యూఏఈ వేదిక కానుంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు సెలక్టర్లకు సైతం జట్టు ఎంపిక సవాల్‌గా మారనుంది. దీంతో జట్టు ఎలా ఉండనుంది ఎవరెవరు చోటు దక్కించుకోనున్నారు అవేవి ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ఆసియా కప్‌కు టీమ్ఇండియా జట్టును ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో చోటు దక్కకపోవచ్చని క్రీడా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇటీవల ముగిసిన అండర్సన్- తెందుల్కర్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై గిల్ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో అతడే టాప్ స్కోరర్. నాలుగు సెంచరీలు సహా 754 పరుగులు చేశాడు. అటు రోహిత్ రిటైర్మెంట్ తర్వాత కెప్టెన్ నియమితుడైన గిల్, సారథిగానూ ఆకట్టుకున్నాడు. అలా బ్యాటర్‌గా, కెప్టెన్‌గా రాణించినా గిల్‌కు ఆసియాకప్‌లో మాత్రం ఆడే అవకాశం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం టీమ్ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. అతడి సారథ్యంలో గత కొన్ని సిరీస్‌ల్లో టీమ్ఇండియా రాణిస్తోంది. అందుకే టీ20 జట్టులో ప్రయోగాలు చేయడానికి బీసీసీఐ సెలెక్టర్లు మొగ్గు చూపడం లేదట. టీ20ల్లో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ రాణిస్తున్నారు. ఈ జోడీ అద్భుత ఆరంభాలు అందిస్తుంది.అందుకే ఓపెనింగ్ జోడీని సెలెక్టర్లు మార్చే సాహసం చేయడం లేదని తెలుస్తోంది. మిడిలార్డర్ కూడా పటిష్ఠంగానే ఉంది. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకు సింగ్ ఉన్నారు. దీంతో మిడిలార్డర్‌లో కూడా పోటీ తీవ్రంగా ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్ పేరును ఆసియా కప్ జట్టుకు పరిశీలించకపోవచ్చు! గిల్‌తోపాటు యశస్వీ జైస్వాల్‌కు కూడా మొండి చెయ్యి ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అతడిని ప్రస్తుతం రెడ్ బాల్ క్రికెట్ మీద ఎక్కువ దృష్టి పెట్టమని సెలెక్టర్లు సూచించినట్లు ప్రచారం సాగుతోంది. అలాగే శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌కు కూడా ఈ ఆసియా కప్ జట్టులో స్థానం దక్కకపోవచ్చు. కానీ ఈ జట్టు కూర్పుపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే!ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌తోనే భారత్ జర్నీ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికకానుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్ ఉంది. ఇక సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో ఒమన్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది టీమ్ఇండియా. 2026 టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. 2023లో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీ ఈసారి టీ20 ఫార్మాట్లో అలరించనుంది. దీంతో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇందులో ఆడే ఛాన్స్ లేదు.

# కేవలం 22 బంతుల్లోనే
# హాఫ్ సెంచరీ

## - మరోసారి అదరగొట్టిన డెవాల్డ్ బ్రెవిస్

సౌతాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రేవస్ క్రికెట్ ప్రపంచాన్ని ఒక ఊపు ఊపేస్తున్నాడు. ఈ 22 ఏళ్ల యువ ఆటగాడు ఇప్పుడు ఆస్ట్రేలియాపై మూడో టీ20 మ్యాచ్‌లో మరో విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించాడు. కేవలం 26 బంతుల్లోనే 53 పరుగులు చేసి, తనదైన స్టైల్లో ఆస్ట్రేలియా బౌలర్లను ఉతికి ఆరేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 6 భారీ సిక్సులు కొట్టడం విశేషం. జూనియర్ ఏబీ డివిలియర్స్ అని పిలుచుకునే బ్రేవస్, ఇదే సిరీస్‌లో ఇంతకుముందు ఓ సెంచరీ కూడా సాధించాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య మూడో, చివరి టీ20 మ్యాచ్ కైర్న్స్ మైదానంలో జరిగింది. ఈ సిరీస్ 1-1తో సమంగా ఉండటంతో, ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా



మారింది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు కేవలం 49 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అలాంటి క్లిష్ట సమయంలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన బ్రేవస్ మొదట నెమ్మదిగా ఆడాడు. తన మొదటి 10 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత గేర్ మార్చి, తర్వాతి 16 బంతుల్లోనే 42 పరుగులు సాధించి తన తుఫాన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. అతను కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, ఆస్ట్రేలియాపై అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్‌గా తన రికార్డును తానే అధిగమించాడు. ఈ సిరీస్‌లో ఇంతకుముందు అతను 25 బంతుల్లోనే ఫస్ట్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బ్రేవస్ బ్యాటింగ్ స్ట్రోక్స్‌లో హైలైట్ 10వ ఓవర్. ఆస్ట్రేలియా బౌలర్ ఆరోన్ హార్డీ వేసిన ఆ ఓవర్లో బ్రేవస్ ఒంటరిగా 26 పరుగులు సాధించాడు. ఆ ఓవర్లో ఒక వైడ్ బాల్ కూడా రావడంతో మొత్తం 27 పరుగులు వచ్చాయి. హార్డీ ఓవర్లో మొదటి రెండు బంతుల్లో కేవలం 2 పరుగులు మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత బ్రేవస్ వరుసగా నాలుగు సిక్సులు బాది ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు.

# మ్యాక్స్‌వెల్ విధ్వంసకర బ్యాటింగ్



సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఆఖరి టీ20లో గ్లేన్ మ్యాక్స్‌వెల్(36 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్‌ను ఆసీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 172 పరుగులు చేసింది.బ్రెవిస్(26 బంతుల్లో ఫోర్,6 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. రాసీ వాన్ డెర్ డస్సెన్(26 బంతుల్లో 3 ఫోర్లతో 38 నాటౌట్), రిస్టన్ స్టబ్స్(23 బంతుల్లో 2 ఫోర్లతో 25) రాణించారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు.అనంతరం ఆసీస్ 19.5 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసి గెలుపొందింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్‌తో పాటు మిచెల్ మార్ష్(37 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో కగిసో రబడా(2/32), క్వేన్ మఫకా(2/36) రెండేసి వికెట్లు తీయగా.. కోర్బిన్ బోచ్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు.చివరి 12 బంతుల్లో ఆసీస్ విజయానికి 12 పరుగుల అవసరం కాగా.. కోర్బిన్ బోచ్ సంచలన బౌలింగ్‌తో ఉత్కంఠ రేపాడు. 19వ ఓవర్‌లో బెన్ ద్వార్షాయిస్(1), నాథన్ ఎల్లిస్(0)లను ఔట్ చేసిన బోచ్ రెండు పరుగులు మాత్రమే ఇచ్చాడు. దాంతో ఆఖరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 10 పరుగులు అవసరమై మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ లుంగి ఎంగిడి వేసిన ఆఖరి ఓవర్‌లో మ్యాక్స్‌వెల్ తొలి రెండు బంతుల్లోనే (2, 4 ) 6 పరుగులు రాబట్టాడు. ఆ తర్వాతి రెండు బంతులు డాట్ కావడంతో చివరి రెండు బంతులకు నాలుగు పరుగులు అవసరమయ్యాయి. ఈ క్రమంలో మ్యాక్స్ బౌండరీ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

# పాండ్యా సన్‌రైజర్స్‌కు
# ఆడాల్సింది

## ● మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయాల్సిందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. ఐపీఎల్ 2012కి ముందు హార్దిక్ పాండ్యా గురించి అప్పటి సన్‌రైజర్స్ హైదరాబాద్ మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పానని, కానీ అతను పట్టించుకోలేదన్నాడు. లక్ష్మణ్ తన మాట విని హార్దిక్ పాండ్యాకు అవకాశం ఇచ్చి ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోనే కొనసాగేవాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ కామెంట్రీ ప్యానెల్ నుంచి ఇర్ఫాన్ పఠాన్‌ను బీసీసీఐ తప్పించిన విషయం తెలిసిందే. స్టార్ క్రికెటర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడినట్లు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను విమర్శించడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడిందని ప్రచారం జరిగింది. కానీ హార్దిక్ పాండ్యా ఫిర్యాదుతోనే తనను కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలిగించారని ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పఠాన్ స్పష్టం చేశాడు. తనకు హార్దిక్ పాండ్యాకు ఎలాంటి గొడవలు లేవని, కెరీర్ ప్రారంభంలో అతనికి చాలా అండగా నిలిచానని చెప్పాడు.'క్రికెట్ వ్యాఖ్యాతగా విమర్శించడం మా పని. బాగా ఆడితే కొనియాడటం.. ఆడకపోతే విమర్శించడం కామెంటేటర్లుగా మా బాధ్యత. హార్దిక్ పాండ్యాతో నాకు ఎలాంటి గొడవలు లేవు. నా తర్వాత బరోడా నుంచి వచ్చిన ఆటగాళ్లందరికి మేం అండగా నిలిచాం. దీపక్ హుడా, కృనాల్ పాండ్యా, హార్దిక్ పాండ్యాల్లో ఎవరూ కూడా ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్ మాకు సాయం చేయలేదని చెప్పలేదు.2012లో హార్దిక్ పాండ్యా గురించి సన్‌రైజర్స్ మెంటార్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పాను. కానీ ఆయన నా మాట పట్టించుకోలేదు. దాంతో 2012లో హార్దిక్ పాండ్యా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. నేను చెప్పిన మాట లక్ష్మణ్ విని ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడేవాడు.హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పుడు అతనికి నేను అండగా నిలిచాను. ముంబై అభిమానుల నుంచి వచ్చిన విమర్శలను తిప్పికొట్టాను. ఇక ఆటగాళ్లను కామెంటేటర్లు విమర్శించడం పెద్ద తప్పే కాదు. ప్రతీ ఆటగాడు విమర్శలు ఎదుర్కొనేవాళ్లే. సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్‌లు కూడా విమర్శలను ఎదుర్కొన్నవారే. కానీ కెప్టెన్సీ విషయంలో హార్దిక్ పాండ్యాపై విమర్శలు సరైనవి కావు.'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# చిరంజీవి బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల

### ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు- తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట.

వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇం-టె-స్ట్ ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. కానీ ఇప్పుడు అక్టోబర్ కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్



ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.

# రజనీ, అజిత్ ఆఫ్‌స్క్రీన్ గురించి పట్టించుకోరు: మాధవన్



విలక్షణ నటుడు ఆర్. మాధవన్ తన సినీ ప్రయాణం, వ్యక్తిగత సిద్ధాంతాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తన ఆఫ్‌స్క్రీన్ ఇమేజ్‌కు సంబంధించి సూపర్‌స్టార్ రజనీకాంత్, తన స్నేహితుడు అజిత్ కుమార్‌ల నుంచి ఎంతో స్ఫూర్తి పొందానని ఆయన వెల్లడించారు. నటనకు అవసరం లేనప్పుడు తాను జుట్టుకు రంగు వేసుకోనని, సహజంగా ఉండేందుకే ఇష్టపడతానని స్పష్టం చేశారు.ఓ తాజా ఇంటర్వ్యూలో మాధవన్ మాట్లాడుతూ, "రజనీకాంత్ గారు ఆఫ్‌స్క్రీన్‌లో చాలా సాధారణంగా ఉంటారు, కానీ తెరపై అద్భుతాలు చేస్తారు. నా స్నేహితుడు అజిత్ కూడా అంతే. వారిని చూసి నేను నేర్చుకున్నది ఏమిటంటే, మన ఆఫ్‌స్క్రీన్ ఇమేజ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను నాలా సౌకర్యంగా ఉంటాను," అని తెలిపారు. తనకు ఎవరితోనూ పోటీ లేదని, తన సామర్థ్యాలతో తనను తాను సవాలు చేసుకుంటూ ముందుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు.అవార్డుల గురించి ప్రస్తావిస్తూ, వాటి కంటే ప్రేక్షకుల అభిమానమే తనకు గొప్పదని మాధవన్ అన్నారు. "నలభై ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా అవార్డులు రాలేదని కొందరు అనొచ్చు. కానీ నాకు వాటితో పనిలేదు. చిత్ర పరిశ్రమలో నా కన్నా గొప్ప నటులు ఎందరో ఉన్నారు. వారికి కూడా సరైన గుర్తింపు దక్కలేదు. దిలీప్ కుమార్ లాంటి మహానటుడికే జాతీయ అవార్డు రాలేదు" అని గుర్తుచేశారు.ఇన్నేళ్ల కెరీర్‌లో తనకు మంచి పాత్రలు లభించడమే సంతోషాన్నిస్తుందని మాధవన్ తెలిపారు. ఇటీవల ఆయన నటించిన 'ఆప్ జైసా కోయి' చిత్రం విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో 40 ఏళ్ల పెళ్లికాని యువకుడి పాత్రలో ఆయన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి.

# బెంగాల్ ఫైల్స్ ట్రైలర్ విడుదల




ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ది బెంగాల్ ఫైల్స్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు-లు కీలక పాత్రల్లో నటించారు.

# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి

### అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరన

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు- పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు- ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# 'ఓజీ' నుంచి ప్రియాంక లుక్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ఓజీ' నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను శనివారం చిత్ర బృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె 'కన్మణి' అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పోస్టర్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.'రన్ రాజా రన్', 'సాహో' చిత్రాల ఫేమ్ సుజీత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను మునుపెన్నడూ చూడని శక్తివంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో చూపించబోతున్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ 'ఓజాస్ గంభీర' అనే పాత్రలో నటిస్తుండగా, ఆయన సరసన ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తున్నారు. తాజా పోస్టర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. భారీ తారాగణంతో, ఉన్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




